జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
## కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
బుధవారం 21-1-2026 పేజీలు : 10

# పురపోరుకు సై

- ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో రాజకీయ వేడి
- కాంగ్రెస్, బిఆర్ఎస్‌ల, బిజెపి మధ్య ప్రధాన పోటీ
- మున్సిపల్ పోరుకు సై అంటున్న యువత
- చైర్మన్ గిరి కోసం ఇరు పార్టీల ఆరాటం
- ఉమ్మడి కరీంనగర్‌లో కనిపించని జనసేన
- ఎన్నికల షెడ్యూల్ పై ఉత్కంఠ

కరీంనగర్ బ్యూరో,జనవరి 20( ప్రజాజ్యోతి)

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రాజకీయ వాతావరణం రోజురోజుకు వేడెక్కుతోంది. కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల జిల్లాల పరిధిలోని మున్సిపాలిటీలు, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌పై కాంగ్రెస్, బీజేపీ, బిఆర్ఎస్ పార్టీల మధ్య ఉత్కంఠభరిత పోటీ నెలకొంది. ఉమ్మడి జిల్లాలో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్తో పాటు పలు మున్సిపాలిటీలు కీలకంగా మారాయి. ముఖ్యంగా పట్టణ ఓటర్లు ఈసారి ఏ పార్టీకి పట్టం కడతారన్నదానిపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. గతంలో ఆధిపత్యం చెలాయించిన బీఆరచవతీతీచస్ ఈసారి పరిస్థితులు అనుకూలంగా లేవని అంచనా వేస్తుండగా, కాంగ్రెస్ ప్రభుత్వంలోకి వచ్చిన తర్వాత పట్టణాల్లో తన ప్రభావాన్ని పెంచు కునే ప్రయత్నాల్లో ఉంది.మరోవైపు బీజేపీ కూడా కరీంనగర్ కేంద్రంగా బలమైన వ్యూహా ంతో ముందుకు వెళ్తోంది.ఈ నేపథ్యంలో కరీంనగర్ కార్పొరేషన్ లో డివిజన్ల పునర్వి భజన మాజీ కార్పొరేటర్లకు ఊహించని షాక్‌గా మారింది. డివిజన్ల సంఖ్య, సరిహ ద్దులు మారడంతో పలువురు పాత కార్పొరే టర్ల రాజకీయ భవితవ్యంపై అనిశ్చితి నెలకొంది.

మిగతా 10లో...




# మహిళల సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

6 లో..

- సుల్తానాబాద్‌లో ఇందిరా మహిళా శక్తి సంబరాలు
- వడ్డీ లేని రుణాలుగా రూ.58.86 లక్షల చెక్కుల పంపిణీ
- రూ.20 కోట్లతో సుల్తానాబాద్ అభివృద్ధి
- ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు

సుల్తానాబాద్, జనవరి 20: (ప్రజా జ్యోతి): మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి మహారాణులుగా తీర్చిదిద్దడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని...



# పేద ప్రజల అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

- వేములవాడ యాదవ సంఘానికి రూ.4 లక్షల మంజూరు
- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

2 లో..



# గుమ్లాపూర్ అంబేద్కర్ యువజన సంఘం కార్యవర్గం



**చొప్పదండి ,జనవరి 20 ( ప్రజా జ్యోతి):** చొప్పదండి మండలం గుమ్లాపూర్ అంబేద్కర్ యువజన సంఘం కార్యవర్గాన్ని ఏర్పాటు చేసుకున్నారు. అధ్యక్షులు గా కోలపురి హన్మంతు, ఉపాధ్యక్షులుగా కోలపురి పోచయ్య, కోశాధికారి కోలపురి అంజయ్య, ప్రధాన కార్యదర్శి కోలపురి వెంకటేష్, ప్రచార కార్యదర్శి చిలుక ప్రశాంత్, చీట్టీ ఎజెంట్లు కోలపురి సాగర్, వెంకటేష్, కార్యవర్గ సభ్యులు కోలపురి లచ్చయ్య, మల్లేశం, అంజయ్య, కనుకయ్య, రవి, రాజయ్య, మల్లయ్య, పోశయ్య, దుర్గయ్య ఎన్నికయ్యారు.

# జర్నలిస్టుల సంక్షేమం కోసం డబ్ల్యూజేఐ నిరంతర పోరాటం



ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పంజాల రాధాస్వామిగౌడ్, ప్రధాన కార్యదర్శి సందూరి చంద్రమౌళి, సంయుక్త కార్యదర్శి కాంపెల్లి మల్లిఖార్జున స్వామి, కోశాధికారి నగునూరి రాజయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**కరీంనగర్ టౌన్, జనవరి 20 (ప్రజాజ్యోతి):** రాష్ట్రంలోని గ్రామీణ జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యంగా వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజేఐ) నిరంతరం పోరాటం చేస్తోందని యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాడూరు కరుణాకర్, కార్యదర్శి శివనాద్రి ప్రమోద్ కుమార్ తెలిపారు.పెద్దపల్లి జిల్లా అంతర్గాం, రామగుండం మండలాల ప్రెస్ క్లబ్ సభ్యులు కరీంనగర్?లో డబ్ల్యూజేఐ నేతలను కలిసి, తమ ప్రెస్ క్లబ్?లను డబ్ల్యూజేఐ అనుబంధంగా కొనసాగించేందుకు వినతిపత్రం అందజేయగా నాయకులు అంగీకరించారు. ఈ సందర్భంగా కరుణాకర్ మాట్లాడుతూ, సమాజాన్ని చైతన్యపరచడంలో జర్నలిస్టుల పాత్ర కీలకమన్నారు.డబ్ల్యూజేఐ దీర్ఘకాలిక పోరాటం వల్ల ప్రింట్?తో పాటు టెలివిజన్, రేడియో, డిజిటల్ మీడియాల్లో పనిచేసే జర్నలిస్టులు వర్కింగ్ జర్నలిస్టుల చట్టం, కార్మిక భద్రతా పరిధిలోకి వచ్చారని తెలిపారు. జర్నలిస్టుల ఐక్యతతోనే సమస్యలకు పరిష్కారం సాధ్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో

# వీణాధరి ఉన్నత పాఠశాలలో ఉచిత కంటి వైద్య శిబిరం



పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**చొప్పదండి, జనవరి 20(ప్రజా జ్యోతి):** చొప్పదండి పట్టణం లోని వీణాదరి ఉన్నత పాఠశాలలో మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. విద్యార్థిని, విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. కరీంనగర్ లోని డాక్టర్ అగర్వాల్ హాస్పిటల్ నుండి ప్రముఖ డాక్టర్ సావర్కర్ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు చేసి తగు సూచనలు చేశారు. పాఠశాల నిర్వాహకులు మాట్లాడుతూ ఇప్పుడు ఎక్కువగా చిన్నవాళ్ళ నుండి పెద్ద వరకు సెల్ఫోన్ ఉపయోగిస్తున్నారని, టీవీల ముందు తక్కువ దూరంలో ఉండి చూడడం వల్ల కంటి చూపు తగ్గి రకరకాల ఇబ్బందులు పడుతున్నారని, విద్యార్థులకు దగ్గర, దూరపు చూపు లోపిస్తున్నదని అన్నారు. అందుకే పాఠశాలలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో

# పేద ప్రజల అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**- వేములవాడ యాదవ సంఘానికి రూ.4 లక్షల మంజూరు**

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**వేములవాడ, జనవరి 20 (ప్రజాజ్యోతి):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేద ప్రజల అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తోందని ప్రభుత్వం విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.వేములవాడ పట్టణ యాదవ సంఘ భవనం అభివృద్ధికి ప్రభుత్వం విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మంగళవారం రూ. 4 లక్షలు మంజూరు చేశారు. వేములవాడ నియోజకవర్గంలో అన్ని వర్గాలకు సమావేశాల కోసం సంఘభవనాల అభివృద్ధికి నిధులు కేటాయిస్తున్నట్లు ఆయన తెలిపారు. గత ప్రభుత్వంలో లేని విధంగా కుల సంఘాల భవనాల అభివృద్ధి, ఇందిరమ్మ ఇళ్లు,



డబుల్ బెడ్?రూమ్ ఇళ్లు, ఆరోగ్య సమస్యలతో బాధపడేవారికి ఎల్.ఓ.సి, ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన వారికి ముఖ్యమంత్రి సహాయ నిధులు – – పార్టీలకు, కులాలకు, మతాలకు అతీతంగా అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిరం ప్రసాద్, ఎక్కలుదేవి గంగయ్య, బాలు, మామిండ్ల పర్శరాములు, మోతుకు గంగయ్య, కుల సంఘ సభ్యులు, భగవంతరావు నగర్ ప్రజలు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# పెద్దమ్మల సంఘభవనం ప్రారంభించిన ప్రభుత్వ విప్



**వేములవాడ, జనవరి 20 (ప్రజాజ్యోతి):** వేములవాడ పట్టణం లక్ష్మీపురం పరిధిలోని పెద్దమ్మ ల కాలనీలో నూతనంగా నిర్మించిన సంఘభవనాన్ని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తూ, గతంలో తమ సమస్యలను పట్టించుకున్న నాయకుడు లేడని అన్నారు. 25 సంవత్సరాలుగా వేములవాడలో నివసిస్తున్నామని, గతంలో డబుల్ బెడ్రూమ్ ఇళ్ల హామీలు ఇచ్చినా అమలు కాలేదని, గత ఎమ్మెల్యే సంఘభవనం నిర్మిస్తానని చెప్పి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని కాలనీవాసులు పేర్కొన్నారు. అయితే ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పలుమార్లు తమ కాలనీకి వచ్చి సమస్యలు తెలుసుకుని, ఇచ్చిన మాట ప్రకారం సంఘభవనాన్ని నిర్మించి ఇచ్చారని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, సీసీ రోడ్లు, మోరీ నిర్మాణం వంటి అభివృద్ధి పనులు చేపట్టినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఎప్పుడూ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు అండగా ఉంటామని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దమ్మల కాలనీ వాసులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# అధ్వాన్నంగా గుడాటిపల్లి గ్రామ రోడ్డు



**శంకరపట్నం, జనవరి 20 (ప్రజా జ్యోతి):** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలోని నూతన గ్రామపంచాయతీ గుడాటిపల్లి గ్రామంలో ప్రధాన రోడ్డు గుంతలతో అధ్వాన స్థితికి చేరింది. రోడ్డు మొత్తం పాడైపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో గుంతలు కనిపించక వాహనాలు అదుపు తప్పి ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే రోడ్డు పరిస్థితిని పరిశీలించి, తక్షణమే మరమ్మతులు చేపట్టాలని గుడాటిపల్లి గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆత్మార్పణ దినోత్సవం

**ముస్తాబాద్, జనవరి 20 (ప్రజా జ్యోతి):** వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆత్మార్పణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ముస్తాబాద్ మండల కేంద్రంలో ఆర్యవైశ్య మహిళల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవి విగ్రహానికి పుష్పమాలలు వేసి, కుంకుమార్చనలు, అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. భజనలు, దీపారాధనతో ఆలయ ప్రాంగణం భక్తిమయంగా మారింది. ధర్మ పరిరక్షణ కోసం దేవి చేసిన ఆత్మార్పణ స్ఫూర్తిదాయకమని మహిళలు పేర్కొంటూ, దేవి కృపతో సమాజం సుఖసంతోషాలతో, శాంతియుతంగా అభివృద్ధి చెందాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.



# ఫిరోజ్ కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సహాయం

**కోరుట్ల, జనవరి 20 (ప్రజాజ్యోతి) :**
కోరుట్ల పట్టణానికి చెందిన దివ్యాంగుడు ఫిరోజ్ ఇటీవల మృతి చెందడంతో జిల్లా దివ్యాంగుల కమిటీ సభ్యులు, దివ్యాంగ నాయకులు స్పందించి ఆయన కుటుంబానికి రూ. 10,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఫిరోజ్ కుటుంబానికి అన్ని విధాలా అండగా నిలుస్తామని, ముఖ్యంగా ఆయన కుమార్తెల చదువుల విషయంలో పూర్తి సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఫిరోజ్ భార్య కూడా దివ్యాంగురాలు కావడంతో, కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యేలా ప్రజా ప్రతినిధులతో మాట్లాడి ప్రయత్నం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా



దివ్యాంగుల కమిటీ సభ్యులు, దివ్యాంగ సంఘ నాయకులు మరియు ఫిరోజ్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# భావనఋషి సంఘం అధ్యక్షుడిగా దూస రఘు ఎన్నిక



**వేములవాడ, జనవరి 20 (ప్రజాజ్యోతి):**
వేములవాడ పట్టణం మార్కండేయ నగర్‌లో మంగళవారం నిర్వహించిన భావనఋషి సమాజ సేవా సంఘం (పద్మశాలి) కుల సంఘం ఎన్నికల్లో దూస రఘు అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. గత వారం విడుదలైన నోటిఫికేషన్ నుంచి పోలింగ్ దాకా హోరాహోరీగా ప్రచారం సాగింది. ఈ ఎన్నికల్లో ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ దూస రఘు, సీనియర్ పాత్రికేయుడు మద్దిరాల నరేశ్ మధ్య పోటీ జరిగింది. మొత్తం 326 ఓట్లకు గాను 257 ఓట్లు పోలవ్వగా, దూస రఘుకు 168 ఓట్లు, మద్దిరాల నరేశ్?కు 89 ఓట్లు వచ్చాయి. దూస రఘు 79 ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించారు. మాజీ కౌన్సిలర్ గూడూరి మధు మద్దతు ఇచ్చిన అభ్యర్థి గెలవడంతో ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భావనఋషి సమాజ సేవా సంఘం సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జీవన్‌రెడ్డిని కలిసిన ఆర్ఎంపీ-పీఎంపీ అసోసియేషన్ నూతన కార్యవర్గం

**జగిత్యాల టౌన్, జనవరి 20 (ప్రజాజ్యోతి):**
జగిత్యాల పట్టణంలోని ఇందిరా భవన్?లో ఆర్?ఎంపీ--పీఎంపీ అసోసియేషన్ నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శి, కార్యవర్గ సభ్యులు మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అత్యంత క్రియాశీలకంగా సేవలందిస్తున్నవారు ఆర్?ఎంపీ--పీఎంపీలేనని అన్నారు. కరోనా కాలంలో వీరు అత్యధిక సేవలు అందించారని ప్రశంసించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆర్?ఎంపీ--పీఎంపీలకు శిక్షణ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఆర్?ఎంపీ--పీఎంపీ సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సంబంధిత



మంత్రి దామోదర రాజనర్సింహ దృష్టికి తీసుకెళ్లి అవసరమైన ప్రోత్సాహం అందేలా చొరవ చూపుతానని హామీ ఇచ్చారు.

# డైరీ ఆవిష్కరణ

**కరీంనగర్ టౌన్, జనవరి 20 (ప్రజాజ్యోతి):**
కరీంనగర్ జిల్లా ఏసీ, రిఫ్రిజిరేషన్, వాషింగ్ మెషిన్ టెక్నీషియన్స్ అసోసియేషన్ డైరీని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నా యౌ ం క ం లు ం , వివిఎనచవతీచిర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు "అల్ఫోర్స్" డా. వి. నరేందర్ రెడ్డి వావిలాలపల్లి లోని అల్ఫోర్స్ విద్యాసంస్థల కేంద్ర కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డా. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో టెక్నీషియన్ల పాత్ర ఎంతో విశిష్టమని, గృహోపకరణాల వినియోగంలో వారి సేవలు కీలకమని అన్నారు. టెక్నీషియన్ల సేవలను ప్రభుత్వం గుర్తించి, వారికి ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డిని అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జి. సత్యనారాయణ, ఉపాధ్యక్షులు ఆర్. సంతోష్, జనార్ధన్, కార్యదర్శి ఎం.డి. ఖలీల్, కార్యవర్గ సభ్యులు రఫీ, శ్రీమంత్ రెడ్డి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.




# నూతన పాలకవర్గానికి సన్మానం

**కొనరావుపేట, జనవరి 20 (ప్రజా జ్యోతి):**
కోనరావుపేట మండలం మామిడిపల్లి ఎంపీపీఎస్ పాఠశాల ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పన్నాల లక్ష్మారెడ్డి, ఉపసర్పంచ్ కాసర్ల పవిత్ర, వార్డు సభ్యులు బెదిర బీరయ్య, బెదిర మహిపాల్, కాలేరు రవి, నంద్యాడపు రజిత, లోకుర్తి శంకర్, స్వరూప, సంజీవ్, గీత, నర్సింగాలలను శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థుల సంఖ్య పెంచేందుకు, మౌలిక వసతులు మెరుగుపరచేందుకు తన వంతు సహకారం అందిస్తానన్నారు. ఉపాధ్యాయులు నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, గ్రామ అభివృద్ధి కోసం కలిసి



పనిచేయాలని, విద్యా సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పాపయ్య, ఉపాధ్యాయులు, యువశక్తి చైర్మన్ సారూగు నరేష్, వైస్ చైర్మన్ జవ్వాజి రాజు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ యువజన సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**కరీంనగర్ టౌన్, జనవరి 20( ప్రజాజ్యోతి):**
బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్?ను బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఎంపీ ఆర్. కృష్ణయ్య హైదరాబాద్‌లోని తన కార్యాలయంలో ఘనంగామంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ బీసీ యువత ఐక్యంగా ముందుకు సాగుతూ సామాజిక, రాజకీయ, విద్యా రంగాల్లో చైతన్యంతో పోరాడాలని పిలుపునిచ్చారు. యువతలో అవగాహన పెంచడంలో బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం నాయకులు, కార్యకర్తలు, వివిధ జిల్లాల ప్రతినిధులు పాల్గొన్నారు. భవిష్యత్తులో బీసీ యువత హక్కుల సాధన కోసం మరిన్ని సామాజిక ఉద్యమాలు చేపడతామని నర్సింగోజు శ్రీనివాస్ తెలిపారు.



# గణతంత్ర దినోత్సవ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి




**కరీంనగర్ బ్యూరో, జనవరి 20( ప్రజాజ్యోతి):**
జిల్లా కేంద్రంలో ఈ నెల 26న నిర్వహించనున్న గణతంత్ర దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు ఘనంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో పోలీస్ కమిషనర్ గౌస్ ఆలంతో కలిసి నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఆమె మాట్లాడారు. పోలీస్ కవాతు మైదానంలో స్టేజీ, పార్కింగ్, విద్యుత్, అలంకరణ, సౌండ్ వ్యవస్థలతో పాటు తాగునీరు, అగ్నిమాపక ఏర్పాట్లు చేయాలని సూచించారు. పాఠశాల విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని, వివిధ ప్రభుత్వ శాఖల స్టాళ్లు, 108, 102, బాల రక్షక్, సఖి వాహనాల ప్రదర్శన ఏర్పాటు చేయాలని తెలిపారు. ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందించేందుకు పేర్లను పంపాలని ఆదేశించారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణకు పూర్తి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్, ఆర్డీవో తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా వాసవి కన్యకా పరమేశ్వరి మాత ఆత్మార్పణ దినోత్సవం



**ఎన్‌టీపీసీ, జనవరి 20 (ప్రజాజ్యోతి):** ఆర్యవైశ్యుల కులదైవం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని ఎన్టీపీసీ మేడిపల్లి సెంటర్?లోని చిలుకలయ్య గుడిలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రావికంటి వరప్రసాద్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి.అమ్మవారికి గాజులతో విశేష అలంకరణ చేసి, సంప్రదాయ పద్ధతుల్లో ఆరాధనలు, మంగళహారతులు నిర్వహించారు. మహిళలు సంప్రదాయ వేషధారణలో పాల్గొని ఒడి బియ్యం సమర్పించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు, అన్నవితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ సభ్యులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఉద్యోగాలు సాధించిన యువతను అభినందించిన కలెక్టర్



**పెద్దపల్లి ప్రతినిధి,జనవరి 20 (ప్రజాజ్యోతి):** కేంద్ర బలగాల్లో ఉద్యోగాలు సాధించిన యువతకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అభినందనలు తెలిపారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో తన చాంబర్‌లో దాసం శ్యామ్, బి. ప్రశాంత్ (సీఐఎస్ఎఫ్), రావవేని స్వప్న (బీఎస్ఎఫ్)లను సన్మానించారు. మూడు నెలల ఉచిత శిక్షణలో పాల్గొని ఉద్యోగాలు సాధించడం అభినందనీయమని పేర్కొంటూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సుల్తానాబాద్‌లో అంగరంగ వైభవంగా వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం



**సుల్తానాబాద్ జనవరి 20 (ప్రజాజ్యోతి):** సుల్తానాబాద్ పట్టణంలో వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవ వేడుకలు మంగళవారం అంగరంగ వైభవంగా, కన్నుల పండువగా నిర్వహించారు. పట్టణంలోని ఆర్యవైశ్య భవన్ ఆవరణలో ఉన్న శ్రీ వాసవి మాత ఆలయంలో ఉదయం నుంచే ప్రత్యేక పూజలు, అభిషేకాలు ఘనంగా సాగాయి. మహిళలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించారు.ఆలయ అర్చకులు వల్లకొండ మహేష్ ప్రత్యేక పూజలు నిర్వహించగా, శ్రీ వాసవి మాత దేవాలయం చైర్మన్ చకిలం మారుతి ఆధ్వర్యంలో కార్యక్రమాలు సవ్యంగా జరిగాయి. ఈ సందర్భంగా అమ్మవారి పల్లకి సేవను వైభవంగా నిర్వహించారు. మహిళలు దీపాలు వెలిగించి అర్చకులకు అందజేయగా, ఆలయ ప్రాంగణం భక్తి పరవశంతో మార్మోగింది.ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం నాయకులు మాట్లాడుతూ కన్యక పరమేశ్వరి దేవి తన భౌతిక శరీరాన్ని త్యజించి అగ్నిలో లీనమైన పవిత్ర దినమే వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవమని తెలిపారు. ఈ రోజు వాసవి మాత తన నిజ స్వరూపమైన ఆదిపరాశక్తిగా అవతరించిన దినమని పేర్కొన్నారు. ఆమె చేసిన త్యాగం వైశ్య ధర్మాన్ని లోకానికి చాటి చెప్పిందని, ఆమె సిద్ధాంతాలు ప్రపంచ శాంతి, సామాజిక సామరస్యత, ధర్మ పరిరక్షణకు పునాదిగా నిలిచాయని వివరించారు.అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసి, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ ప్రతినిధులు, వాసవి క్లబ్ సభ్యులు, మహిళా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఇదే సందర్భంగా సుల్తానాబాద్ పట్టణంలోని శ్రీ శివాలయంలోనూ వాసవి మాత దేవి ఆత్మార్పణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలయ పూజారి వల్లకొండ రమేష్ ప్రత్యేక పూజలు చేయగా, ఆలయ చైర్మన్ అల్లంకి సత్యనారాయణతో పాటు భక్త బృందం కార్యక్రమాల్లో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# సమ్మక్క సారక్క జాతర ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే విజయ రమణారావు



**సుల్తానాబాద్, జనవరి 20 (ప్రజాజ్యోతి):** సుల్తానాబాద్ మండలం నీరుకుల్లలో నిర్వహించనున్న సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లను పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తాగునీరు, వసతి, స్నాన ఘట్టాలు, క్యూ లైన్లు తదితర మౌలిక సదుపాయాలను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు.అనంతరం జాతర ప్రదేశం వరకు రూ.1 కోటి వ్యయంతో నిర్మించిన తారు రోడ్డును ప్రారంభించారు. ఈసారి జాతరకు సుమారు నాలుగు లక్షల మంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉందని, అందుకు అనుగుణంగా అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రంజాన్ మాస నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలి

### జిల్లా అదనపు కలెక్టర్ డి.వేణు



**పెద్దపల్లి ప్రతినిధి,జనవరి 20 (ప్రజాజ్యోతి):** రంజాన్ మాసం ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ డి.వేణు అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్?లో ఆర్డీఓలు, సంబంధిత శాఖల అధికారులతో రంజాన్ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు.ప్రతి మస్జిద్, ఈద్గాలు, కబ్రిస్తాన్ల వద్ద ప్రత్యేక పారిశుద్ధ్య చర్యలు, నిరంతర విద్యుత్, త్రాగునీటి సరఫరా ఏర్పాటు చేయాలని సూచించారు. మస్జిద్ పరిసరాల్లో సీసీ కెమెరాలు, పార్కింగ్ సమస్యలు తలెత్తకుండా చర్యలు, మార్కెట్ల వద్ద భద్రత పెంచాలని తెలిపారు. గ్రామ పంచాయతీల్లో మస్జిద్?ల జాబితా రూపొందించి క్రమం తప్పకుండా శుభ్రత పనులు చేపట్టాలని ఆదేశించారు.అనంతరం తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల 2026--27 ప్రవేశాల పోస్టర్?ను ఆవిష్కరించారు. సమావేశంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి, హజ్ కమిటీ డైరెక్టర్, తదితరులు పాల్గొన్నారు.

# ఖనిలో సమ్మక్క జాతర ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే



**గోదావరిఖని , జనవరి 20(ప్రజా జ్యోతి):** గోదావరిఖని గోదావరినది సమీపంలోని సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లను రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పరిశీలించారు.మంగళవారం ఆయన సింగరేణి ఆర్జీ1 జియం లలిత్ కుమార్,కార్పొరేషన్ అధికారులతో కలసి పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని మౌలిక వసతులు కల్పించాలని ఆదేశించారు.తగిన సలహాలు,సూచనలు అందజేశారు.

# బండలింగంపల్లిలో ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన



**ఎల్లారెడ్డిపేట, జనవరి 20 (ప్రజాజ్యోతి):** ఎల్లారెడ్డిపేట మండలం బండలింగంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను ఎంపీడీవో సత్తయ్య పర్యవేక్షించారు. లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రటరీ కృష్ణ, హౌసింగ్ ఏఈ చైతన్య, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ సంఘం నూతన కమిటీ ఎన్నిక



**ఎల్లారెడ్డిపేట, జనవరి 20 (ప్రజాజ్యోతి):**
రాచర్ల గుండారం ముదిరాజ్ సంఘం నూతన కమిటీని ఎన్నిక చేశారు. అధ్యక్షులుగా జజ్జరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా బోయిని సత్తయ్య, గొట్టం నారాయణ, ప్రధాన కార్యదర్శిగా చెన్నవేణి తిరుమలేష్, క్యాషియర్?గా జజ్జరి నర్సయ్య (తండ్రి చిన్న నర్సయ్య)లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఫిషర్మెన్ కోఆపరేటివ్ సొసైటీ సీఈవో జెట్టి స్వామి, అధ్యక్షుడు మొగుటం శ్రీకాంత్, కార్యదర్శి జజ్జరి నర్సయ్య, మాజీ జిల్లా అధ్యక్షులు రణవేణి లక్ష్మణ్, గ్రామ ఉపసర్పంచ్ జెట్టి కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**ఎల్లారెడ్డిపేట, జనవరి 20 (ప్రజాజ్యోతి):**
సిరిసిల్ల ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి సమక్షంలో ఎల్లారెడ్డిపేట మండలం సింగారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నాగపురి రాజు గౌడ్ బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనను కేకే మహేందర్ రెడ్డి తన నివాసంలో కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నరసయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి పాల్గొన్నారు..

# వార్డు సభ్యుడు రాజేశంకు సన్మానం

**ధర్మారం,జనవరి20(ప్రజాజ్యోతి న్యూస్):**
ధర్మారం మండలంలోని నర్సింగపూర్ గ్రామానికి చెందిన గ్రామంలో 9వ వార్డు సభ్యుడు గుండేటి.రాజేశంను ధర్మారం భజన భక్త మండలి సభ్యులు శాలువాలతో సన్మానించినారు.అనంతరం భజన భక్త మండలిసభ్యులు మాట్లాడుతూ... ప్రతి సోమవారం శ్రీ భక్త మార్కండేయ భజనలలో పాల్గొన్న గుండెటి రాజేశం శివయ్య ఆశీస్సులు ఉంటాయన్నరూ .ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ కాంగ్రెస్ నాయకులు ఒడ్నాలశంకరయ్య,బిజెపి మండల ప్రధాన కార్యదర్శి దేవి రాజలింగు,విశ్వహిందూ పరిషత్ అధ్యక్ష కార్యదర్శులు,భారత్ సెల్ పాయింట్ రవి,ఇప్పలపల్లి సురేందర్,దాసి రవీందర్ నేత, భూదారపు భార్గవ్ నేత, వడ్నాల రవి నేత,మల్యాల శ్రీనివాస్,గడ్డం శ్రీనివాస్, తబలిస్ట్ అమర పెల్లి మల్లేశం, గంగరాజు,పవన్ కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.



# తైక్వాండో తో బాలికలకు ఆత్మరక్షణ - అబ్బురపరిచిన బాలికల విన్యాసాలు

## - సుద్దాలలో బెల్ట్, సర్టిఫికెట్ల ప్రధానోత్సవం - ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**కోనరావుపేట:జనవరి:20(ప్రజాజ్యోతి):**
మహిళలు బాలికలకు పై జరుగుతున్న అఘాత్యాల బారి నుండి కాపాడుకునేందుకు రక్షణగా తైక్వాండో దోహదపడుతుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సూచించారు. మంగళవారం కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలోని శ్రీ రుషి వాణి విద్యానికేతన్ పాఠశాలలో సన్ రైజ్ తైక్వాండో అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన 50 మంది విద్యార్థులకు బెల్ట్ ప్రధాన మహోత్సవానికి ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బాలికలు ఆత్మరక్షణ కోసమని తల్లిదండ్రులు తైక్వాండో నేర్పించడం శుభ పరిణామం అన్నారు. గతంలో మాదిరిగా కాకుండా మహిళలు, బాలికలు అన్ని రంగాల్లో రాణించేందుకు ఉత్సాహం చూపుతున్నారన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో బాలికలకు ఉచిత మార్షల్ ఆర్ట్స్ విద్యను నేర్పించేందుకు పథకాన్ని నిర్వహించడం సంతోషకరమన్నారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించడం కొరకు సీఎం కప్ ద్వారా 40 ఆటలను రాష్ట్రవ్యాప్తంగా ఆడించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. బాలికలు చేసిన విన్యాసాలు అబ్బురపరిచాయని, మరింతగా తైక్వాండోలో ఉన్నత స్థాయికి ఎదిగి ఒలంపిక్స్ లో మెడల్స్ రసాధించాలని ఆకాంక్షించారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి బాలికల్లో ఆత్మస్థైర్యం నింపుతున్న నిర్వాహకులను అభినందించారు. అనంతరం విద్యార్థులకు బెల్టులు, సర్టిఫికెట్లను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా అందజేశారు.

**అబ్బురపరిచిన విన్యాసాలు..** తైక్వాండో బెల్టు ప్రధానోత్సవం సందర్భంగా బాలికలు చేసిన విన్యాసాలు చూపరులను అబ్బురపరిచాయి. బాలికలు తలపై గొంతుపై నుదుటిపై లైట్ ట్యూబ్స్ తో పగలగొట్టడం, పొట్టపై బండరాలను సుత్తితో పగలగొట్టడం, నిప్పుతో ఉన్న టైల్స్ ను చేతితో పగలగొట్టడం,





రెండు కర్రలను తిప్పడం, నాంచాక తిప్పడం లాంటి విన్యాసాలు అతిథులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుంటెల్లి నాగరాజు, తైక్వాండో రాష్ట్ర అసోసియేషన్ కోశాధికారి గందె సంతోష్, పాఠశాల కరస్పాండెంట్ స్వామి దాస్, ఏఎంసి చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, సన్ రైజ్ తైక్వాండో కోచ్ మంగళగిరి శ్రీనివాస్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా,గ్రామ శాఖ అధ్యక్షుడు నిరటి సంజీవ్, నాయకులు ఎర్రవెల్లి నాగరాజు కచ్చకాయల బాలరాజు, రమేష్,వార్డు సభ్యులు, కుంపు అసిస్టెంట్ గ్రాండ్ మాస్టర్ నేరెళ్ల శ్రీధర్ గౌడ్, తైక్వాండో కోచ్ లు విజయసింహచారి, సంతోష్, నాయకులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రంజాన్‌కు అన్ని వసతులు కల్పించాలి

## -నీరు, విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు ఉండవద్దు

## -అదనపు కలెక్టర్ గడ్డం నగేష్-వివిధ శాఖల అధికారులతో సమీక్ష



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి జనవరి – 20 (ప్రజాజ్యోతి):**
రంజాన్ పండుగకు ప్రణాళిక ప్రకారం అన్ని వసతులు కల్పించాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. రంజాన్ సందర్భంగా జిల్లాలోని వివిధ శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, పోలీసులతో జిల్లాలోని అన్ని మసీద్ కమిటీల అధ్యక్షులు, మైనార్టీ సంఘం ప్రతినిధులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించగా, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడుతూ.. రానున్న రంజాన్ సందర్భంగా జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీలు, ఆయా గ్రామ పంచాయతీల పరిధిలోని అన్ని మసీద్ లు, ఈద్గాల వద్ద ప్రతి రోజు తాగునీరు, విద్యుత్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, నిత్యం పారిశుద్ధ్య పనులు చేయాలని, బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని మున్సిపల్, గ్రామపంచాయతీ, సెస్ అధికారులను ఆదేశించారు. అలాగే వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు నిర్వహించాలని, ఆర్ అండ్ బీ, పంచాయత్ రాజ్ శాఖ అధికారులు కావాల్సిన మరమ్మతు, అభివృద్ధి పనులు చేయాలని సూచించారు. పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో రేషన్ సరుకులు, సిలిండర్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. ముస్లింలకు ముందస్తుగా రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. రంజాన్ కోసం ముందస్తుగా సమావేశం నిర్వహించిన అధికారులకు మైనార్టీ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలియజేశారు. కబ్రస్తాన్లలో భారీ వృక్షాలను తొలగించాలని, పరిసరాలు శుభ్రం చేయాలని, విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని, సిరిసిల్లలో స్లాటర్ హౌస్ నిర్మించాలని, ప్రతి మూడు నెలలకు ఒకసారి సమావేశం ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల సమాచారం అందించాలని పలు మసీద్ కమిటీల అధ్యక్షులు కోరారు. సమావేశంలో అడిషనల్ ఎస్పీ చంద్రయ్య, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయి, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి భారతి తదితరులు పాల్గొన్నారు.

# సాయంపేటలో పశువులకు గర్భకోశ వ్యాధి శిబిరం

**ధర్మారం,జనవరి20(ప్రజా జ్యోతి న్యూస్):** సాయంపేట గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని పశుగణ అభివృద్ధి సంస్థ,పశువర్ధక శాఖ సంయుక్తంగా నిర్వహించారు.ఈ శిబిరాన్ని గ్రామ సర్పంచ్ కూస శ్రీవాణి తిరుపతి ప్రారంభించారు. రైతులు వ్యవసాయశీతో పాటు పాడి పశువులు పెంచుకోవాలని సర్పంచ్ సూచించారు.పశువులకు సోకే గర్భకోశ వ్యాధి పట్ల పాడి రైతులు అప్రమత్తంగా ఉండాలని పశు వైద్యాధికారి డాక్టర్ అజయ్ కుమార్ సూచించారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లా సూపర్వైజర్ రాఘవ మాట్లాడుతూ రైతులు పాడి పశువులకు కృత్రిమ గర్భా ధారణ ఇంజక్షన్స్ వేసుకోవడం ద్వారా అధిక పాల దిగుబడి పెరుగుతుందని మేలు జాతి దూడలు జన్మిస్తాయని అన్నారు.గోపాలమిత్ర చేసే కృతిమ గర్భాదారణ ద్వారా ఆడదూడలు జన్మించే వీర్యం అందుబాటులోకి వచ్చిందని పాడి రైతులు దీనిని వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దయ్యాల రజిత రాకేష్,వార్డు సభ్యులు


బొమ్మగాని సాక్షిత మహేష్,ఆకునూరి మల్లేష్,కాంపెల్లి కిష్టయ్య, చేనేల్లి సత్తయ్య,పబ్బతి స్వామి,ఐలవేణి కనుకమ్మ అంజయ్య,కాంపెల్లి ఏషమ్మ,రాంకిరణ్,ఎలవవతీతీచసవవతీతీచ గోపాల మిత్రులు మల్లెశం,రాజేశం,పాడి రైతులు పాల్గొన్నారు.

# మహిళల సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

**-సుల్తానాబాద్‌లో ఇందిరా మహిళా శక్తి సంబరాలు-వడ్డీ లేని రుణాలుగా రూ.58.86 లక్షల చెక్కుల పంపిణీ**

**-రూ.20 కోట్లతో సుల్తానాబాద్ అభివృద్ధి - ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు**



**సుల్తానాబాద్, జనవరి 20: (ప్రజా జ్యోతి):** మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి మహారాణులుగా తీర్చిదిద్దడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు స్పష్టం చేశారు. సుల్తానాబాద్ మండల కేంద్రంలోని యశోద--నరహరి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సంబరాలు కార్యక్రమంలో ఆయన పాల్గొని, మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలుగా రూ.58,86,470 విలువైన చెక్కులను పంపిణీ చేశారు. అలాగే మున్సిపల్ పరిధిలో ఇందిరమ్మ చీరలను స్థానిక నాయకులతో కలిసి అందజేశారు.కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేకు మున్సిపల్ కమిషనర్?తో పాటు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత తొమ్మిదేళ్ల బీఆర్?ఎస్ పాలనలో మహిళా సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారని విమర్శించారు. స్వర్గీయ వైయస్ రాజశేఖర్‌రెడ్డి మహిళలకు వడ్డీ లేని రుణాలు అందించి వారి జీవితాల్లో వెలుగులు నింపారని గుర్తు చేశారు. కానీ అనంతరం వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం మహిళల సంక్షేమాన్ని పక్కన పెట్టిందన్నారు. బతుకమ్మ పేరుతో అప్పట్లో పంపిణీ చేసిన చీరలు మహిళలు ధరించిన దాఖలాలు లేవని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్?రెడ్డి నాయకత్వంలో మహిళలకు గర్వంగా ధరించేలా నాణ్యమైన చీరలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకాన్ని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచడం, అర్హులందరికీ రేషన్ కార్డుల జారీ, రైతులకు రుణమాఫీతో పాటు సన్నవడ్లకు బోనస్, దేశంలోనే ఎక్కడా లేని విధంగా సన్నబియ్యం పంపిణీ వంటి పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు.సుల్తానాబాద్ పట్టణాన్ని గత పాలకులు భ్రష్టు పట్టించారని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కేవలం రెండేళ్లలోనే కోట్లాది రూపాయలతో అభివృద్ధి బాట పట్టించామని చెప్పారు. బస్సు డిపో ఏర్పాటు, సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం, పాత వార్డుల్లో హైదరాబాద్ స్థాయిలో రహదారుల అభివృద్ధి జరిగిందన్నారు. పట్టణ చెరువును మినీ ట్యాంక్‌బండ్‌గా అభివృద్ధి చేసి, బతుకమ్మ నిమజ్జనానికి అనువైన సదుపాయాలు కల్పించనున్నట్లు తెలిపారు. త్వరలో ఆర్అండ్‌బీ శాఖను రూ.8 కోట్లతో అభివృద్ధి చేస్తామన్నారు."అభివృద్ధి చేయడం నా బాధ్యత—ప్రశ్నించడం మీ హక్కు" అని పేర్కొన్న ఎమ్మెల్యే, రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ ప్రకాష్‌రావు, తహసీల్దార్ బషీరొద్దీన్, మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్, కాంగ్రెస్ నాయకులు శ్రీగిరి శ్రీనివాస్, బిరుదు సమతకృష్ణ, వేగోళం అబ్బయ్యగౌడ్, ఊట్ల వరప్రసాద్, అంతటి పుష్పలత, మమ్మద్ నిషాద్ రఫీక్, అమీర్ శెట్టి, రాజలింగం, ముత్యాల రవీందర్, గరిగే శ్రీనివాస్ కుమార్, కిషోర్, న్యాతరి శ్యాంసుందర్, సిద్ధ తిరుపతి, గాదాసు రవీందర్, చింతల రాజు, దున్నపోతుల రాజయ్య, తొర్రికొండ ప్రభాకర్ తదితరులు, పార్టీ శ్రేణులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# బాపురెడ్డికి వికాస్ రావు పరామర్శ

**కథలాపూర్, జనవరి 20(ప్రజాజ్యోతి):** మండలంలోని భూషణరావుపేట గ్రామానికి చెందిన మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డిని బిజెపి రాష్ట్ర నాయకులు వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ చెన్నమనేని వికాస్ రావు మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాపురెడ్డి తల్లి నర్సవ్వ అనారోగ్యంతో ఇటీవలే మృతిచెందగా, బాధితకుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మల్యాల మారుతి, జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షుడు గోపాల్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు



వెంకటేశ్వరావు, సీనియర్ నాయకులు ఆనంద్ రెడ్డి, జలంధర్ రెడ్డి, గడీల గంగప్రసాద్, జిల్లా సత్యం, నాయకులు శ్రీను, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకల పై ఆర్జీవన్ జిఎం సమీక్ష



**గోదావరిఖని , జనవరి 20(ప్రజా జ్యోతి):** గోదావరిఖని జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో ఈనెల 26న నిర్వహించతలబెట్టిన గణతంత్ర వేడుకలపై సింగరేణి ఆర్జీవన్ జిఎం లలిత్ కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు.మంగళవారం స్థానిక జీఎం కార్యాలయంలో జరిగిన ఈ సమావేశానికి ఆర్జీవన్ ఏరియాలోని వివిధ విభాగాల అధికారులు హాజరయ్యారు.ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని,జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో పరేడ్ కోసం మార్చ్ పాస్ట్,జాతీయ గీతం,సాంస్కృతిక కార్యక్రమాలకు తగిన విధంగా ఏర్పాట్లు చేయాలని,ఈ సారి జరుగు వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.వివిధ పాఠశాలల నుండి వచ్చిన విద్యార్థులకు స్వీట్లు సమకూర్చాలని తెలిపారు.

# యువత ఐక్యత కోసం మైభారత్


**వికాస్ మండల్ అభియాన్ ప్రారంభం**

**ధర్మారం,జనవరి20(ప్రజా జ్యోతి న్యూస్):** గ్రామీణ యువతను ఏకం చేసి వారిని అభివృద్ధి పథంలో నడిపించడమే లక్ష్యంగా 'మై భారత్ పెద్దపల్లి' మరియు 'యువశక్తి యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ – పత్తిపాక' వారి సంయుక్త ఆధ్వర్యంలో "వికాస్ మండల్ అభియాన్" కార్యక్రమాన్ని మంగళవారం పత్తిపాక గ్రామంలో ప్రారంభించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ...గ్రామీణ స్థాయిలో ఉన్న యువజన సంఘాలను బలోపేతం చేయడమేనని తెలిపారు.ఇప్పటివరకు యువజన సంఘాలు లేని ప్రాంతాల్లో నూతన సంఘాలను ఏర్పాటు చేసి, వారిని 'మై భారత్ పెద్దపల్లి' ఉమ్మడి కరీంనగర్ జిల్లా విభాగాలకు అనుసంధానం చేయనున్నట్లు పేర్కొన్నారు. దీనివల్ల భవిష్యత్తులో మై భారత్ నిర్వహించే ప్రతిష్టాత్మక కార్యక్రమాల్లో గ్రామీణ యువత చురుగ్గా పాల్గొనే అవకాశం కలుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పత్తిపాక గ్రామ సర్పంచ్ మాందాల శ్రావణి హరీష్,గ్రామ కార్యదర్శి తాళ్ల కిరణ్ కుమార్ యువతను ఉద్దేశించి సామాజిక సేవలో యువత పాత్ర కీలకమని వారు కొనియాడారు. ఈనెల 20వ తేదీ నుండి 27వ తేదీ వరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు.




# క్వాలిస్ వాహనం బోల్తా పలువురికి గాయాలు

**కొడిమ్యాల, జనవరి 20:** క్వాలిస్ వాహనం బోల్తాపడి గాయాలైన ఘటన కొడిమ్యాల మండలంలో మంగళవారం చోటుచేసుకుంది.ఎస్సై సందీప్ తెలిపిన వివరాల ప్రకారం వరంగల్ జిల్లా ధర్మసాగర్ మండలానికి చెందిన శివరాత్రి సురేష్ కుటుంబ సభ్యులతో కలిసి వేములవాడ దర్శనం పూర్తి చేసుకుని కొండగట్టు ఆలయానికి వెళ్తుండగా వారు ప్రయాణిస్తున్న క్వాలిస్ వాహనం అదుపుతప్పి నాచుపల్లి శివారులోని జేఎన్టీయూ కాలేజీ సమీపంలోని రోడ్డు పక్కన ఉన్న చిన్న కాలువలో బోల్తాపడింది.ముందున్న వాహనాన్ని తప్పించే క్రమంలో ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు.ఈ ఘటనలో వాహనంలో ప్రయాణిస్తున్న సురేష్?తో పాటు కుటుంబ సభ్యులకు స్వల్ప గాయాలు కాగా,వారిని జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు.ఈ ఘటనపై సురేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు డ్రైవర్ పల్లెపు రాజుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



# బీసీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం

**మేడిపల్లి, జనవరి 20 (ప్రజాజ్యోతి):** కట్లకుంట గ్రామంలో 17 బీసీ కులాల సంయుక్త బీసీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నికైంది. అధ్యక్షులుగా శ్రీపతి దామోదర్, ఉపాధ్యక్షులుగా బిరుదురాజు అశోక్, కార్యదర్శిగా బక్కశెట్టి రాజరెడ్డి, కోశాధికారిగా మదాసు రవి, రైటర్?గా కట్ట రమేష్ గౌడ్, గౌరవ అధ్యక్షులుగా బెజ్జారపు అనిల్ కుమార్‌ను ఎన్ను కున్నారు. నూతన నాయకులకు సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. బీసీ వర్గాల హక్కులు, సంక్షేమం, సామాజిక అభివృద్ధి కోసం సమిష్టిగా పనిచేస్తామని నూతన అధ్యక్షులు శ్రీపతి దామోదర్ తెలిపారు.





# "ఉన్నత శిఖరాలను అధిరోహించాలి"

**- జిల్లా కౌన్సిల్ మెంబర్ కథలాపూర్ మహేష్**



**కథలాపూర్, జనవరి 20(ప్రజాజ్యోతి):** కథలాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా బీజేపీ కౌన్సిల్ మెంబర్ కథలాపూర్ మహేష్ పదో తరగతి విద్యార్థులకు మంగళవారం పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ పదవ తరగతి జీవితం లో ఒక మలుపు అని, ఈ దశలో చూపే కృషి భవిష్యత్తుకు పునాది అవుతుందని అన్నారు. క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసం, నైతికతను అలవర్చుకోవాలన్నారు. విద్యార్థులు పరీక్షలను భయపడకుండా ధైర్యంగా ఎదుర్కొని, తమ ప్రతిభను చాటుకోవాలని పది తరగతి విద్యార్థులకు హితవు పలికారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గంగారాం తండాలో వైద్య శిబిరం

**కొడిమ్యాల,జనవరి 20,(ప్రజాజ్యోతి):** మండలం గంగారాంతండా గ్రామంలో సర్పంచ్ వినోద్ నాయక్ ఆధ్వర్యంలో పిహెచ్ వైద్యులచే మంగళవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 80 మందికి పైగా గ్రామస్తులకు పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డా.నరేష్, సిబ్బంది పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం శ్రీకాంత్ గౌడ్ దరఖాస్తు

**తిమ్మాపూర్ జనవరి 20 ( ప్రజాజ్యోతి ):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల పరిధిలోని అలుగునూర్ 8వ డివిజన్‌స్థానికులుముంజ శ్రీకాంత్ గౌడ్ మంగళవారం మానకొండూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ టికెట్ తనకు కేటాయించాలని కోరుతూ పార్టీ కార్యాలయంలో దరఖాస్తు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 8 వ డివిజన్ అభివృద్ధి కోసం తనకు టికెట్ కేటాయించాలని దరఖాస్తు చేసినట్లు పేర్కొన్నారు.



# సెకండ్ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలి



**జగిత్యాల టౌన్,జనవరి 20,(ప్రజాజ్యోతి):** 18 సంవత్సరాలుగా వైద్య, ఆరోగ్య శాఖలో కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ పనిచేస్తున్న సెకండ్ ఏఎన్ఎంల ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలనీ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు ఉద్యోగులు 2026 జనవరి20 మంగళవారం రోజున జగిత్యాలలో వినతిపత్రం సమర్పించారు. చాలి చాలని జీతాలతో వైద్య, ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న మా జీవితాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం వెలుగులు నింపాలని విజ్ఞప్తి చేశారు. మంత్రి లక్ష్మణ్ కుమార్ కు తెలంగాణ సెకండ్ ఏఎన్ఎంల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు గాండ్ల మధురిమతో పలువురు కలిసి తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా మధురిమ మాట్లాడుతూ తెలంగాణ మెడికల్, హెల్త్ సర్వీసెస్ రిక్రూట్మెంట్ పరిధిలో గత 13 నెలల క్రితం ఎంపిహెచ్ మహిళా ఉద్యోగాల కోసం నిర్వహించిన పరీక్ష ఫలితాలను ప్రభుత్వం విడుదల చేసి ఉద్యోగాలను భర్తీచేసి 6 వేల మంది కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ లో సెకండ్ ఏ ఎన్ ఎం లను ఆదుకోవాలన్నారు. ఉద్యోగాల్లో ఉండి మరణించిన సెకండ్ ఏఎనఎంవతీతీచంల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని మధురిమ మంత్రిని కోరారు. ప్రజలకు ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న సెకండ్ ఏఎన్ఎంల సమస్యలు పరిష్కరించాలని, అది కాంగ్రెస్ ప్రభుత్వంతో ద్వారానే అవుతుందనే నమ్మకం ఉందని చెబుతూ ప్రభుత్వం మాపై శ్రద్ధ వహించి కోర్కెలు తీర్చాలని మధురిమ కోరారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ ను కలిసినవారిలో మధురిమతో పాటు రజిత భాయి, శారద, రజిత, సౌజన్య, యమున, సరోజ, శిరీష, శైలజ, జయప్రద, జ్యోతి, ఉజ్వల, శ్రవంతి, మహేశ్వరి మధులత, ఎలిజబెత మేరీ, సుమలత, చిలుకమ్మ తదితరులున్నారు.

# పది పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి సంజయ్‌కు రిటర్న్‌గిఫ్ట్ ఇవ్వాలి


**-పది విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ**

**- బీజేపీ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ చెన్నమనేని వికాస్**

**కథలాపూర్, జనవరి 20(ప్రజాజ్యోతి):** ప్రధాని మోదీ కానుకగా కేంద్ర హోమ్ శాఖ మంత్రి బండి సంజయ్ అందిస్తున్న ఉచిత సైకిళ్లను మంగళవారం చింతకుంట, భూషణ్రావుపేట, సిరికొండ, కథలాపూర్ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు వేములవాడ బీజేపీ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ చెన్నమనేని వికాస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ చెన్నమనేని వికాస్ మాట్లాడుతూ...విద్యలో ముందుకు సాగాలంటే క్రమశిక్షణతో పాటు సౌకర్యాలు కూడా అవసరమని పేర్కొంటూ, రోజూ పాఠశాలకు దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు ఈ సైకిళ్లు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి సంజయ్‌కుమార్?కు రిటర్న్? గిఫ్ట్ ఇవ్వాలన్నారు. **బీజెపి నాయకుల సంబరాలు:** బీజేపీ జాతీయ అధ్యక్షునిగా నూతనంగా ఎన్నికైన నితిన్ నబీన్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ చెన్నమనేని వికాస్ రావు నేతృత్వంలో కథలాపూర్ మండల కేంద్రంలో ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల శాఖ ఆధ్వర్యంలో టపాసులు కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. నూతన జాతీయ అధ్యక్షుని నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ మరింత బలోపేతం అవుతూ దేశ సేవలో ముందుకు సాగాలని డాక్టర్ వికాస్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మల్యాల మారుతి, జిల్లా ఉపాధ్యక్షులు రాచమడుగు వెంకటేశ్వరరావు, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు గోపాల్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు కంటే సత్యనారాయణ, బద్రి సత్యం, వినోద్ రెడ్డి, గాంధారి శ్రీనివాస్, వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు నాగం భూమయ్య, ముదాం రవి, చిత్కూరి మల్లయ్య, న్యానవంది శేఖర్, చేట్పల్లి ప్రసాద్, మల్యాల రమేష్, తిరుపతి, రాజేందర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ కథలాపూర్ మహేష్. బీజేవైఎం మండల అధ్యక్షుడు శివ, కమలాకర్, యువనాయకులు ప్రతాప్, వెంకటేష్, శ్రీకర్, అనిల్ రెడ్డి, వీరేందర్, సురేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేష్,రాజయ్య, రవి, తదితరులు పాల్గొన్నారు.



# సొంత నిధులతో తరగతి గదుల నిర్మాణం



**కోరుట్ల రూరల్,జనవరి 20,(ప్రజాజ్యోతి):** కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామంలో నిమిషకవి నవీన్ - దివ్య, గోనె సురేందర్ - మేఘన లు శిశుమందిర్ లో రెండు అదనపు తరగతి గదుల కోసం సొంత నిధులు వెచ్చించి నిర్మాణం చేపట్టగా అదనపు తరగతి గదుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి బీజేపీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన అదనపు తరగతి గదుల ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు చిట్నేని, అయిలాపూర్ గ్రామ ఉపసర్పంచ్ వనపర్తి సౌమ్య క్రాంతి, విద్య పీఠం కరీంనగర్ ఇంచార్జీ కాటం రవీందర్, జిల్లా కార్యదర్శి బందారి కమలాకర్, జిల్లా అధ్యక్షుడు డాక్టర్ వేముల ప్రభాకర్, మాజీ కౌన్సిలర్ ఇందూరి సత్యం, కోరుట్ల అధ్యక్షుడు వేముల రవి కిరణ్, స్థానిక నాయకులు రమేష్, రాములు, గోపి, రాజు, సురేష్, సుదర్శన్, తుకారం, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# డీజీపీ, ఇంటెలిజెన్స్ డీజీపీలను కలిసిన వెలిచాల రాజేందర్ రావు





**కరీంనగర్:**
కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వెలిచాల రాజేందర్ రావు మంగళవారం హైదరాబాద్‌లో తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి, ఇంటెలిజెన్స్ డీజీపీ విజయ్ కుమార్?ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.డీజీపీ చేపట్టిన 'అరైవ్ అలైవ్' కార్యక్రమం రోడ్డు ప్రమాదాల నివారణలో సత్ఫలితాలు ఇస్తోందని పేర్కొన్నారు. డ్రగ్స్ నియంత్రణ, నేరాల కట్టడి, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖ అంకితభావంతో పని చేయడం వల్ల తెలంగాణలో శాంతిభద్రతలు దేశంలోనే ఉత్తమంగా ఉన్నాయని ఆయన ప్రశంసించారు.

# మోకాళ్ల మార్పిడిపై అపోహలు వద్దు రోబోటిక్ విధానంతో కచ్చితమైన ఫలితాలు డా. సునిల్ దాచేపల్లి




**కరీంనగర్ టౌన్, జనవరి 20 (ప్రజా జ్యోతి):**
మోకాళ్ల నొప్పులతో బాధపడేవారు శస్త్రచికిత్సపై ఉన్న అపోహలు, భయాలను వీడాలని యశోద హాస్పిటల్ సోమాజిగూడ సీనియర్ ఆర్థోపెడిక్ కన్సల్టెంట్ డాక్టర్ సునిల్ దాచేపల్లి సూచించారు. నగరంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా ఏటా సుమారు 30 లక్షల మంది మోకాళ్ల మార్పిడి శస్త్రచికిత్స చేయించుకుంటున్నారని, ఇది అత్యంత విజయవంతమైన చికిత్స అని తెలిపారు.సాంప్రదాయ విధానంతో పోలిస్తే రోబోటిక్ నీ రీప్లేస్?మెంట్ సర్జరీలో నూటికి నూరు శాతం కచ్చితత్వం ఉంటుందని, దీనివల్ల మోకాళ్లు 30--35 ఏళ్ల వరకు పటిష్టంగా ఉంటాయని చెప్పారు. శస్త్రచికిత్స చేసిన నాలుగు గంటల్లోనే నడవవచ్చని, 2--3 రోజుల్లో ఇంటికి వెళ్లవచ్చని తెలిపారు. ఈ విధానంలోనొప్పి,రక్తస్రావంచాలాతక్కువగాఉంటుందన్నారు.నొప్పులకు ఇంజెక్షన్లు తాత్కాలిక ఉపశమనం మాత్రమే ఇస్తాయని, అధికంగా మందులు వాడితే కిడ్నీలకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఇటీవల అరుణా భోరాకు రోబోటిక్ సర్జరీ చేసి పూర్తిగా కోలుకున్నట్లు తెలిపారు. ప్రతినెల మూడో మంగళవారం అందుబాటులో ఉంటానని, బాధితులు సంప్రదించవచ్చని చెప్పారు.ఈ సమావేశంలో యశోద హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# 450 పడకల ఆసుపత్రి భవనానికి శంకుస్థాపన చేసిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్



**జగిత్యాల టౌన్, జనవరి 20 (ప్రజాజ్యోతి):**
జగిత్యాల జిల్లాలో రూ. 235 కోట్లతో 450 పడకల ఆసుపత్రి భవనం నిర్మాణానికి మంత్రి అడ్లూరి లక్ష్మణ్, శాసనసభ్యులు సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్?తో కలిసి భూమి పూజ నిర్వహించారు. కొత్త ఆసుపత్రి, క్రిటికల్ కేర్ యూనిట్, సెంట్రల్ మెడిసిన్ స్టోర్లు ద్వారా జిల్లాకు, చుట్టుపక్కల ప్రాంతాలకు ఆధునిక వైద్య సేవలు అందుతాయని మంత్రి తెలిపారు. డయాలసిస్, అత్యవసర ప్రసూతి, ఆపరేషన్ థియేటర్లు అందుబాటులోకి రానుండడంతో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు లభిస్తాయని అన్నారు.

# బుగ్గారం గ్రామ సభలో కీలక తీర్మానాలు



**బుగ్గారం, జనవరి 20(ప్రజాజ్యోతి):**
బుగ్గారం గ్రామంలో మంగళవారం ఉదయం 10 గంటలకు సర్పంచ్ నక్క రాజవ్వ అధ్యక్షతన గ్రామ సభను నిర్వహించారు. గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై విస్తృతంగా చర్చించి కీలక తీర్మానాలు చేశారు.ఈ సందర్భంగా ఉన్నత పాఠశాలకు అదనపు టాయిలెట్ల నిర్మాణం, మహిళా సంఘ భవనాలు, మండల సమైక్య భవనాల అభివృద్ధి, పారిశుధ్య నిర్వహణ, వీధి దీపాల మరమ్మతులు, కొత్త సీసీ డ్రైనేజీలు, సీసీ రోడ్ల నిర్మాణాలపై చర్చించారు. గ్రామ పంచాయతీ ఆదాయ--వ్యయాలు, గతంలో తీసుకున్న తీర్మానాల అమలు తీరుపై సమీక్ష నిర్వహించారు.అలాగే నూతన శ్మశానవాటిక నిర్మాణం, గ్రామంలో పైప్?లైన్ లీకేజీల మరమ్మతులు, ఆర్ డబ్ల్యూ ఎస్, పి డబ్ల్యూ ఎస్, మిషన్ భగీరథ పైప్?లైన్ పనుల పురోగతిపై చర్చించారు. ఐసిడిఎస్, హెల్త్ డిపార్ట్మెంట్, ఫారెస్ట్ డిపార్ట్మెంట్, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్, పాఠశాలల పనితీరుపై సభ్యులు లకు సంబంధిత అధికారులు వివరణ ఇచ్చారు.ఈ గ్రామ సభలో వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు, అధికారులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను విన్నవించారు.

# నేటి నుంచి యువత కి సీఎం కప్ క్రీడలు

**జమ్మికుంట, 20( ప్రజాజ్యోతి ):**
గ్రామీణ యువతలో దాగివున్న క్రీడ నైపుణ్యాన్ని వెలికి తీసి ఇవ్వడం కోసం నిర్వహిస్తున్న సీఎం కప్ 2026 క్రీడలు నేటి నుండి మండల స్థాయిలో నాలుగు క్లస్టర్లలో నిర్వహిస్తున్నారు. ఇల్లందకుంట మండలంలో సిరిసేడు క్లస్టర్, రాచపల్లి క్లస్టర్, టేకుర్తి క్లస్టర్, మల్యాల క్లస్టర్ లోనే గ్రామస్థాయి ఆటల పోటీలను నిర్వహిస్తున్నారు. క్లస్టర్ ఇంచార్జిలు సిరిసేడు క్లస్టర్ ఇంచార్జ్ బి.సత్యనారాయణ 9440458494, మల్యాల క్లస్టర్ శంకరయ్య 9849114956, టేకుర్తి క్లస్టర్.శ్రీధర్ రెడ్డి 9154737375, రాచపల్లి క్లస్టర్ సంపత్ 9949436835 లను సంప్రదించాలని కోరారు.. సీఎం కప్ క్రీడలలో కబడ్డీ, కోకో, వాలీబాల్, అథ్లెటిక్స్, యోగ కోసం ఈ రోజు ఉదయం 11 గంటల వరకు క్లస్టర్ పాఠశాల క్రీడా ప్రాంగణంలో హాజరు కావాలని ఆన్ లైన్ ఎంట్రీ ఫామ్ తప్పకుండా ఉండాలని కోరారు.

# ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన

## 54 మంది లబ్ధిదారులకు పట్టాల పంపిణీ



**పెద్దపల్లి ప్రతినిధి,( ప్రజాజ్యోతి), జనవరి 20:**
పట్టణంలోని పేదలకు సొంత ఇంటి కలను సాకారం చేసే దిశగా ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలులో భాగంగా శుక్రవారం 1, 3, 4, 5, 23 మరియు 31వ వార్డుల్లో భూమి పూజ, శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో గౌరవ ఎమ్మెల్యే శ్రీ చింతకుంట విజయరామణారావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే 54 మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలను అందజేశారు. స్వంత ఇంటి కల నెరవేరే దిశగా ఇది ఒక ముఖ్యమైన అడుగుగా లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేదలకు భద్రత, ఆత్మగౌరవం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ప్రతి అర్హ కుటుంబానికి ఇల్లు అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, మేనేజర్ లింగయ్య పాల్గొని పథకం అమలుపై వివరాలు వెల్లడించారు. పనులను వేగవంతం చేయాలని, నాణ్యమైన నిర్మాణాలు చేపట్టాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.కార్యక్రమానికి సంబంధిత వార్డుల ప్రజలు, నాయకులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# యువత మత్తు పదార్థాలకు బానిస కావొద్దు

**మేడిపల్లి జనవరి 20 (ప్రజా జ్యోతి):**
మండల కేంద్రంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎసచవతీతీచ శంకరయ్య మాట్లాడుతూ యువత మత్తు పదార్థాల వైపు మల్లకుండా, హెల్మెట్ లేని డ్రైవింగ్, త్రిబుల్ రైడింగ్, రిజిస్ట్రేషన్ లేని వాహనాలు, సీటుబెల్టు లేని ప్రయాణం వీటివల్ల కలిగే రోడ్డు ప్రమాదాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో, కానిస్టేబుల్ సత్తయ్య, యువకులు దుమాల ఆనంద్, కొత్తూరి రాజం, జ్ఞానేశ్వర్, దుమాల సాయిలు, అజయ్, ప్రజలు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేసిన సుడా చైర్మన్



**కరీంనగర్ టౌన్, జనవరి 20( ప్రజాజ్యోతి):** మంగళవారం సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపనచేశారు. రేకుర్తి 20వ డివిజన్?లో 10 లక్షలతో యుజిడి పైపు లైన్ మరియు రోడ్డు ఫార్మేషన్, శాశామహల్ 37వ డివిజన్?లో 10 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం ప్రారంభించారు.రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో అనేక అభివృద్ధి పనులు చేపట్టినప్పటికీ, కొన్ని పార్టీ నాయకులు అవగాహన పొందడం లేదని విమర్శించారు. రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజల గుండెల్లో నిలిచే విధంగా ముందుకు సాగుతామని తెలిపారు.

# క్రీడల్లో గెలుపోటములు సహజం

## ఇంచార్జి ఎంపీడీవో శ్రవణ్ కుమార్



**రామడుగు,జనవరి 20(ప్రజా జ్యోతి) :** క్రీడల్లో గెలుపోటములు సహజమని ఇంచార్జి ఎంపీడీవో శ్రవణ్ కుమార్ అన్నారు.సీఎం కప్ వెదిర క్లస్టర్ లెవల్ క్రీడాపోటీలను వెదిర స్కూల్ లో మంగళవారం నిర్వహించారు.ఈ పోటీలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. క్రీడలతో శారీరక మానసిక ఉల్లాసం కలుగుతుందని అన్నారు. ఓటమి గెలుపునకు నాంది అని,గెలిచినప్పుడు పొంగిపోకుండా,ఓడినప్పుడు కుంగిపోకుండా నిలకడగా ఉండాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు ఖోఖో, కబడ్డీ, రన్నింగ్, వాలీబాల్, అథ్లెటిక్స్ తదితర పోటీలను నిర్వహించారు. క్లస్టర్ లెవల్లో ఉత్తమ ప్రతిభ చూపిన క్రీడాకారులను మండలస్థాయికి, మండల స్థాయిలో ఉత్తమ ప్రతిభ చూపిన వారిని జిల్లా స్థాయికి ఎంపికచేస్తామని ఎస్జీఎఫ్ మండల సెక్రటరీ దత్తాత్రేయ శర్మ తెలిపారు. కార్యక్రమంలో ఎంఈవో రంగనాథశర్మ, వెదిర హైస్కూల్ హెచ్ఎం సౌజన్య, మాజీ ఎంపిటిసి కె.రాజమల్లయ్య, పీడీ ఇజాజ్, పీఈటీ సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తల అంకితభావమే పార్టీకి శ్రీరామరక్ష

## బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సాయిని మల్లేశం




**చొప్పదండి, జనవరి 20 (ప్రజా జ్యోతి):** బిజెపి కార్యకర్తల పార్టీ అని కార్యకర్తల అంకిత భావమే పార్టీకి శ్రీరామరక్ష అని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సాయిని మల్లేశం అన్నారు. చొప్పదండి బీజేపీ రూరల్ మండల శాఖ అధ్యక్షులుమొగిలి మహేష్ ఆధ్వర్యంలో జరిగిన బిజెపి మండల స్థాయి బూత్ వర్క్ షాప్ కార్యక్రమంలో సాయిని మల్లేశం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 39,945 పోలింగ్ బూత్ కమిటీలు పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకితీసుకువెళ్లాలని ప్రజా సమస్యలపై బూత్ స్థాయిలో పోరాటాలు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. పక్షం రోజుల్లో రాబోయే మున్సిపల్ ఎన్నికలతో పాటు ఈ వేసవిలో జరగనున్న మండల జిల్లా పరిషత్ ఎన్నికలే లక్ష్యంగా బూత్ కమిటీలు పనిచేయాలని విజ్ఞప్తి చేసిన ఆయన 2028లో తెలంగాణలో భారతీయ జనతా పార్టీ నాయకుడు ముఖ్యమంత్రిగా కాబోతున్నాడని జోస్యం చెప్పారు.పాకిస్తాన్ సమస్యను ఆపరేషన్ సింధూర్ బాలాకోట్ సర్జికల్ స్ట్రైక్ లతో పరిష్కారం దిశగా అడుగులేసిన భారత్, ఆర్టికల్ 370 రద్దు, రామ మందిర నిర్మాణం, ప్రపంచ స్థాయి రైల్వే రోడ్డు నెట్వర్క్, ఉచిత కరోనా వ్యాక్సిన్ , ఉచిత బియ్యం, నూతన ఉపాధి చట్టంతో పేదలకు అధికంగా పని దినాలు నోట్ల రద్దుతో దొంగ నోట్ల సమస్యకు పరిష్కారం సహా అనేక కార్యక్రమాలు నిర్వహించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కార్యక్రమంలో కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, తాజా మాజీ ఎంపిటిసిలు గొల్ల గట్టయ్య తోట కోటేష్, చిట్యాల పెల్లి ఉపసర్పంచ్ బాలు, విలాసాగరం అంజయ్య, బైరగోని కిట్టు గౌడ్, కుక్కల అంజయ్య ,దామెర మధుసూదన్ రెడ్డి, కొమ్ము రమేష్, ఎడ్ల సురేష్,పురం శెట్టి సతీష్, , తాళ్లపల్లి రవి, రాపల్లి శ్రీనివాస్, ముదిగంటి దుశాంత్ రెడ్డి, చాతర్ల శ్రీనివాస్, సాదుల రమేష్, దయ్యాల శేఖర్, పాలోజి వెంకటరమణ, గుండె వెంకటేష్, గాండ్ల వేణు, సింగసాని కనకయ్య, ఊకంటి రాజకుమార్ రెడ్డి, సముద్రాల శంకర్, బద్దెనపల్లి లచ్చయ్యతమ్ముడి రాజు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై అవగాహన



**కరీంనగర్ బ్యూరో, జనవరి 20 (ప్రజాజ్యోతి):** జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన 'అరైవ్-అలైవ్' అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను రోడ్డు భద్రత నియమాల పట్ల అవగాహన కల్పించారు. గత ఏడాది 200 మంది ప్రాణాలు కోల్పోవడం, ప్రమాదాల్లో 85% బాధితులు పురుషులు, ప్రధాన రహదారుల 'బ్లాక్ స్పాట్లపై' ప్రత్యేక నిఘా, డిఫెన్సివ్ డ్రైవింగ్ అలవాటు వంటి కీలక అంశాలను వివరిస్తూ, నిబంధనలు ఉల్లంఘించేవారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# నూతన ఎస్ ఐగా బాధ్యతలు స్వీకరణ



**కథలాపూర్, జనవరి 20(ప్రజాజ్యోతి):** కథలాపూర్ పోలీస్ స్టేషన్‌కు నూతనంగా నియమితులైన సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్ఐ) సిహెచ్ రవికుమార్ మంగళవారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనకు పోలీస్ సిబ్బంది ఘన స్వాగతం పలికారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం నూతన ఎస్ఐ మాట్లాడుతూ… మండల పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. నేరాల నియంత్రణ, ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం, మహిళలు, బాలికల భద్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తామని అన్నారు. ప్రజలు పోలీస్ శాఖతో సమన్వయం పాటిస్తూ చట్టపరమైన అంశాల్లో సహకరించాలని ఆయన కోరారు. పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమ కార్యకలాపాలకు తావులేకుండా కఠిన చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎక్కటి సంజీవ్‌రెడ్డికి పితృవియోగం

## పరామర్శించిన వొడితల ప్రణవ్



**జమ్మికుంట, జనవరి 20 (ప్రజాజ్యోతి):** ఇల్లందకుంట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు, బోగంపాడ్ మాజీ ఎంపీటీసీ ఎక్కటి సంజీవ్?రెడ్డికి పితృవియోగం ఏర్పడింది. ఆయన తండ్రి ఎక్కటి మల్లారెడ్డి సోమవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా మృతుడి నివాసానికి వెళ్లిన హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మల్లారెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ, సంజీవ్‌రెడ్డి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ పరామర్శ కార్యక్రమంలో ఇల్లందకుంట మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధి నిరోధకంగా మారుతున్న కాంగ్రెస్

## బీజేపీ కిసాన్ మొర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి క్రిష్ణారెడ్డి

**చొప్పదండి, జనవరి 20 (ప్రజా జ్యోతి):**
పేదలకు ఇన్నాళ్లు 100 రోజులుగా ఉన్న ఉపాధి హామీ పనిని 125 రోజులకు పెంచుతున్న విబిజీ రాంజీ ఉపాధి చట్టాన్ని వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ పార్టీ పేదల అభివృద్ధికి నిరోధకంగా మారిందని బిజెపి కిషన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి విమర్శించారు.చొప్పదండి లోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో బీజేపీ రూరల్ మండల అధ్యక్షుడు మొగిలి మహేష్ ఆధ్వర్యంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేదలకు 25 రోజులు పని దినాలు పెంచడమే కాకుండా బయో మెట్రిక్ అటెండెన్స్ తో పేదలకు అందించవలసిన కూలీని కచ్చితంగా 15 రోజులలో అందేలా కూలీల జీవన ప్రమాణాలు పెంచేలా చేసిన విబిజి రాంజీ చట్టాన్ని చేస్తూ కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం పేదలపక్షపాతిననినిరూపించుకున్నదనికృష్ణారెడ్డిఅన్నారు.యూపీ ఏ ప్రభుత్వ హయాంలోని 2004 నుంచి 2014 వరకు నాటి కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం లక్ష 90 వేల కోట్లు కేటాయిస్తే నరేంద్ర మోడీ సర్కార్ 2014 నుంచి 2024 వరకు 8 లక్షల కోట్ల రూపాయలు ఉపాధి హామీపై ఖర్చు పెడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీని ఉద్యమంలా నడుపుతున్న ఘనత మోడీ సర్కార్ ధని ప్రశంసించారు.ఇప్పుడు విబిజీ రాంజీ చట్టంతో ఉపాధి హామీ పథకానికి ఏటా 86 వేల కోట్లకు బదులుగా 1,50,000 కోట్ల రూపాయలు నిధులు పెంచారని తెలంగాణకు కూడా ఏటా 340 కోట్లు ఉపాధి హామీ నిధులు అధికంగా కేంద్రం ఇవ్వబోతుందని వి బి జి రామ్ జి తో తెలంగాణ సహా దేశంలోని అన్ని రాష్ట్రాలలోని గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు ఉపాధి లభించడంతోపాటు ఆదాయం



పెరుగుతుందని, గ్రామాలలో మౌలిక వసతులు పెరుగుతాయని, నీటి నిల్వ వసతుల పెరుగుదలతో భూగర్భ జలాలు పెరుగుతాయని దేశమంతా వీబీజీ రాంజీ కార్యక్రమాన్ని సమర్థిస్తుంటే కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించడం శోచనీయమని ఆయన దుయ్యబట్టారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, తాజా మాజీ ఎంపిటిసిలు గొల్ల గట్టయ్య, తోట కోటేష్, చిట్యాల పెల్లి ఉపసర్పంచ్ బాలు, మాజీ ఉపసర్పంచ్ లు విలాసాగరం అంజయ్య, బైరగోని కిట్టు గౌడ్, కుక్కల అంజయ్య ,దామెర మధుసూదన్ రెడ్డి, కొమ్ము రమేష్, ఎడ్ల సురేష్,పురం శెట్టి సతీష్, , తాళ్లపల్లి రవి, రాపల్లి శ్రీనివాస్, ముదిగంటి దుశాంత్ రెడ్డి, చాతర్ల శ్రీనివాస్, సాదుల రమేష్, దయ్యాల శేఖర్, పాలోజి వెంకటరమణ, గుండె వెంకటేష్, గాండ్ల వేణు ,సింగసాని కనకయ్య, ఊకంటి రాజకుమార్ రెడ్డి, సముద్రాల శంకర్, బద్దెనపల్లి లచ్చయ్య,తమ్ముడి రాజు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల సంక్షేమం కోసమే రాష్ట్ర ప్రభుత్వం కృషి

## ధర్మారం లో కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులు పంపిణీ చేసిన విప్

కొనరావుపేట: జనవరి.20(ప్రజా జ్యోతి): పేద ప్రజల సంక్షేమం కోసం సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుందని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు కోనారావుపేట మండలం ధర్మారం గ్రామంలోనీ శ్రీనివాస కళ్యాణ మండపంలో అర్హులైన 106 మంది లబ్ధిదారులకు ఒక కోటి విలువైన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ 71 మంది లబ్ధిదారులకు 23 లక్షల 86 వేల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రాన్ని గత ప్రభుత్వం అప్పుల కుప్పగా మార్చిన కానీ ఇందిరమ్మ రాజ్యంలో గత ప్రభుత్వ అమలు చేస్తున్న ఒక్క పథకాన్ని కూడా రద్దు చేయకుండా నూతన పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు అలాగే గతి పది సంవత్సరాల్లో పది రేషన్ కార్డులు కూడా ఇవ్వలేదన్నారు తెలంగాణ వ్యాప్తంగా రేషన్ కార్డులు లేని వారికి కార్డులు ఇస్తూ వెంటనే ఆరు కిలోల సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు రాష్ట్రవ్యాప్తంగా ఐదు లక్షల 61 వేల నూతన రేషన్ కార్డులు మంజూరు 27 లక్షల 83 వేల అదనపు ఇంటి సభ్యులను రేషన్ కార్డుల్లో నమోదు చేసినట్లు తెలిపారు నిరుపేదలకు పక్కా ఇంటి నిర్మాణం కోసం వారి సొంత ఇంటి కలను సాకారం చేస్తూ ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు పేద ప్రజలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందజేయడం జరుగుతుందన్నారు.
కోనరావుపేట మండలంలో త్వరలోనే 35 ఎకరాలు ఒక ప్రభుత్వ పరంగా అభివృద్ధికి శ్రీకారం చుడుతామని తెలిపారు మండల పరిధిలోని ప్రభుత్వ భూముల సర్వే చేసి విస్తీర్ణంపై అధికారులు దృష్టి సారించాలని సూచించారు ఈ కార్యక్రమంలో కొనరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చ కాయల ఎల్లయ్య , కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి ,మండల అధ్యక్షులు ఫిరోజ్ పాషా , జిల్లా ఉపాధ్యక్షులు చేపూరి గంగాధర్ గుప్తా ఏఎంసి వైస్ చైర్మన్ ప్రభాకర్, ఉప సర్పంచ్ వెలిశాల శ్రీనివాస్ డైరెక్టర్ వెంకన్న , తహసిల్దార్ వరలక్ష్మి ఎంపీడీవో స్నిగ్ధ రెడ్డి డిప్యూటీ తహసిల్దార్ ప్రవీణ్ వివిధ గ్రామాల సర్పంచులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు





# పుర పోరుకు సై...

**- ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో రాజకీయ వేడి - కాంగ్రెస్, బిఆర్ఎస్ ల, బిజెపి మధ్య ప్రధాన పోటీ**

**- మున్సిపల్ పోరుకు సై అంటున్న యువత - చైర్మన్ గిరి కోసం ఇరు పార్టీల ఆరాటం**

**- ఉమ్మడి కరీంనగర్ లో కనిపించని జనసేన - ఎన్నికల షెడ్యూల్ పై ఉత్కంఠ**

**కరీంనగర్ బ్యూరో,జనవరి 20( ప్రజాజ్యోతి)**
ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రాజకీయ వాతావరణం రోజురోజుకు వేడెక్కుతోంది. కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల జిల్లాల పరిధిలోని మున్సిపాలిటీలు, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌పై కాంగ్రెస్, బీజేపీ, బిఆర్ఎస్ పార్టీల మధ్య ఉత్కంఠభరిత పోటీ నెలకొంది. ఉమ్మడి జిల్లాలో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు పలు మున్సిపాలిటీలు కీలకంగా మారాయి. ముఖ్యంగా పట్టణ ఓటర్లు ఈసారి ఏ పార్టీకి పట్టం కడతారన్నదానిపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. గతంలో ఆధిపత్యం చెలాయించిన బీఆరచవతీతీచస్ ఈసారి పరిస్థితులు అనుకూలంగా లేవని అంచనా వేస్తుండగా, కాంగ్రెస్ ప్రభుత్వంలోకి వచ్చిన తర్వాత పట్టణాల్లో తన ప్రభావాన్ని పెంచుకునే ప్రయత్నాల్లో ఉంది.మరోవైపు బీజేపీ కూడా కరీంనగర్ కేంద్రంగా బలమైన వ్యూహంతో ముందుకు వెళ్తోంది.ఈ నేపథ్యంలో కరీంనగర్ కార్పొరేషన్ లో డివిజన్ల పునర్విభజన మాజీ కార్పొరేటర్లకు ఊహించని షాక్‌గా మారింది. డివిజన్ల సంఖ్య, సరిహద్దులు మారడంతో పలువురు పాత కార్పొరేటర్ల రాజకీయ భవితవ్యంపై అనిశ్చితి నెలకొంది.
కొందరు నేతలు తమకు పట్టున్న డివిజన్లు విడిపోయాయని అసంతృప్తి వ్యక్తం చేస్తుండగా, కొత్త ముఖాలకు అవకాశాలు పెరుగుతున్నాయన్న చర్చ సాగుతోంది.ఇదే సమయంలో బిఆర్ఎస్ పార్టీ కరీంనగర్ కార్పొరేషన్‌తో పాటు మున్సిపాలిటీల్లో సర్వేలు నిర్వహిస్తూ క్షేత్రస్థాయి సమాచారం సేకరిస్తోంది. ఎక్కడ బలం ఉంది, ఎక్కడ బలహీనత ఉందన్న అంశాలపై పార్టీ అధిష్టానం దృష్టి సారించినట్లు తెలుస్తోంది. అభ్యర్థుల ఎంపిక విషయంలో ఈ సర్వేలు కీలకంగా మారనున్నాయని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.మరోవైపు బీజేపీ నేత బండి సంజయ్ కరీంనగర్‌ను కేంద్రంగా చేసుకుని ప్రత్యేక వ్యూహంతో ముందుకు సాగుతున్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు, జాతీయ రాజకీయ అంశాలను స్థానిక సమస్యలతో అనుసంధానం చేస్తూ పట్టణ ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. కరీంనగర్?లో పార్టీ క్యాడర్‌ను బలోపేతం చేయడమే లక్ష్యంగా సమావేశాలు, కార్యక్రమాలు ముమ్మరం చేశారు.ఇటీవల జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కొండగట్టులో తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల్లో స్వతంత్రంగా పోటీ చేస్తామని ప్రకటించడంతో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో జనసేన నాయకులు పుర పోరుకు సై అంటున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో జనసేన పార్టీ పట్ల యువత మొగ్గు చూపుతున్న మంచి నాయకత్వం లేకపోవడం వల్ల ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో జనసేన పుర పోరుకు సై అంటుందా లేదా ప్రశ్నగా మిగిలిపోతుందా అనేది సందేహమే.మొత్తంగా చూస్తే, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు కేవలం స్థానిక సంస్థల పోరాటంగా కాకుండా, మూడు ప్రధాన పార్టీల బలాబలాలను నిర్ధారించే కీలక రాజకీయ సమరంగా మారుతున్నాయి. డివిజన్ పునర్విభజనలు, సర్వేలు, వ్యూహాలు, నేతల కదలికలతో పట్టణ రాజకీయాలు మరింత ఉత్కంఠభరితంగా మారుతున్నాయి.ఏది ఏమైనా ఎన్నికల షెడ్యూల్ ఎప్పుడు వస్తుందోనని ఉత్కంఠ గా ఎదురుచూస్తున్నారు.

# ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన బిజెపి సీనియర్ నాయకులు

**చొప్పదండి ,జనవరి 20 (ప్రజా జ్యోతి):**



చొప్పదండి పట్టణానికి చెందిన భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు ఒలుగొత్తుల సురేష్ తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం వారికి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని, రాబోవు చొప్పదండి మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో మనుపాటి మల్లేశం, ఒలుగొత్తుల నరసయ్య, ఇరిశెట్టి సునీల్, మావురపు అజయ్ ఉన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ ఛైర్మన్ కొత్తూరు మహేష్, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, ఆత్మ ఛైర్మన్ గుర్రం రాజేందర్ రెడ్డి, వల్లాల కృష్ణహరి, పెరుమాండ్ల గంగయ్య గౌడ్, ముద్దం తిరుపతి, కొట్టె అశోక్, రాజన్నల తిరుపతి, బండారి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.